# “ఆదాము నందు” - “క్రీస్తు నందు” దృక్పథము

## The “In Adam” – “In Christ” Concept

**పాఠ్యోద్దేశము:** భౌతికమైన మరియు ఆత్మీయమైన పరిధులలో ఉన్న శిరస్సులకు ప్రజలు ఎలా సంబంధించినవారో తెలియజేయుట.

**లేఖనములు:** రోమా 5:12-21; 1 కొరింథీ. 15:22, 45-49; యోహాను 3:6.

### పాఠము

“క్రీస్తునందు” అను మాట క్రైస్తవ ప్రజలకు సాధారణ భాషయైయున్నది. వాస్తవముగా అది ఆ రీతిగా ఉండి తీరాలి, ఎందుకుంటే జీవ మరణ నియమముల నుండి మనలను ‘క్రీస్తునందు’ ఉన్న జీవము నిచ్చు ఆత్మ నియమము విడిపిస్తుంది (రోమా 8:2). “క్రీస్తునందు” అనునది క్రైస్తవులు దేవుని ప్రేమను ఆనందించు స్థలమైయున్నది / వాతావరణమైయున్నది (రోమా 8:39). అపొస్తలుడైన పౌలు ఈ పదజాలమును రోమాపత్రికలోను, అలాగే బైబిలులో ఉన్న అతని ఇతర పత్రికలలోను వాడుతున్నాడు. అన్ని పత్రికలు క్రైస్తవులకే సంబోధిస్తుండగా “క్రీస్తునందు” ఏమి లేదో వివరించు పదము కొరకు చిన్న అవసరత ఉన్నది.

అయిననూ, రోమా మరియు కొరింథీ పత్రికలలో “క్రీస్తునందు” ఉండు విషయమై భిన్నమైన దానిని చర్చించుటకు పౌలు అవసరతను కను గొనెను. ఆదాము “రాబోవు వాని గురుతైయుండెను” అని అతడు అన్నాడు. రోమా 5:14. వ్యక్తిగతముగా మనకు కావలసినంత మరి ఎక్కువైన గ్రహింపును ఇదే గ్రంథకర్త ద్వారా 1 కొరింథీ. 15:22 లో ఇవ్వబడినది - “ఆదాము నందు అందరు ఏలాగు మృతి పొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు”. “ఇదియైన లేదా అదియైన” అను పరిస్థితి యోహాను 3:6 లో నికోదేముతో యేసు మాట్లాడుచున్నప్పుడు పలుకబడినది. “శరీరమూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది.”

“ఆదామునందు” ఉన్న ఆత్మీయ మరణము నుండి క్రైస్తవులమైన మనం విడిపించబడిన ప్పటికినీ, శారీరకరముగా మనమింకను ఆదామునకు సంబంధించిన వారమే (1 కొరింథీ. 1:30; రోమా 8:10). ప్రతిఫలముగా “ఆదామునందు” ఉండుట అంటే క్రీస్తుకు వెలుపల ఉండుట అనుదానిని మనము ఆలోచించవలసిన అవసరత ఉన్నది. క్రీస్తుకు వెలుపల అని అంటే ఆదామునందు ఉన్న ఒక వ్యక్తి “సంఘమునకు వెలుపల” ఉన్నవాడని అర్థము (1 కొరింథీ. 5:12). లోకరాజ్యములో ఈ ప్రస్తుత దుష్టసమయమునందు మరణములో పాపము ఏలుచున్నది (రోమా 5:21; గలతీ. 1:4; 1 యోహాను 2:15-17) క్రీస్తుసంఘ సభ్యులు “పాపపు శరీరము”ను విడిచిపెట్టి యున్నప్పటికినీ, మనము “దత్త పుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము.” (రోమా 8:23). క్రైస్తవులు “ఆదాములో, క్రీస్తునందు” ఉన్నారు.

“ఆదామునందు - క్రీస్తునందు” అను దృక్పథము పూర్వపరమైన వాస్తవము (background fact)గా ఉండి రోమా పత్రిక వ్రాయబడెను. ఈ దృక్పథమును మన మనస్సునందుంచుకొన్న యెడల అన్ని బోధలు అర్థం చేసుకొనుట సులభము. రోమా 5:12-21 లో “ఆదాము నందు” సమస్యలు మరియు “క్రీస్తునందు” దేవుని ఆశీర్వాదములు అనువాటిని గూర్చిన వ్యత్యాసము చూపబడినది. దీనిని మనము తరువాత పాఠములో చర్చించుదము.

రోమా పత్రిక యొక్క వ్యత్యాసము గాని తారతమ్యము గాని క్రైస్తవుల ఆత్మీయ ఆలోచనకు మూలమైయున్నది. “ఆదాము నందు - క్రీస్తునందు” అను దృక్పథము యొక్క ప్రత్యక్షతతో మనకు సమస్య ఉన్నయెడల 1 కొరింథీ. 15:45-49లో కొరింథీ యులకు పౌలు ఇచ్చిన వివరణను చక్కగా అర్థం చేసుకొనగలగాలి. పౌలు కొరింథీ యులతో పద్దెనిమిది నెలలు ఉండినపుడు వారికి బహుగా బోధించి యుంటాడని మనము నమ్మవచ్చు. ఏది ఏమైనా అతడు ఈ పత్రిక వ్రాసే సమయానికి వారు ఇంకా ఎక్కువైన ప్రాథమిక బోధను పొందు అవసరతలో ఉన్నారు. మానవాళి యొక్క భౌతికమైన మరియు ఆధ్యాత్మికమైన దృక్పథమును అర్థం చేసుకొనుటకు అతని ప్రాథమిక భాషను మనము ఉపయోగించగలము.

కొరింథీ పత్రిక దృక్పథమును విచారించెదము. “ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది” (1 కొరింథీ. 15:45). గ్రీకు పదము ‘సూకే’ నుండి ‘ప్రాణము’ అనువదించబడినది. ఇది ఊపిరిని జీవము యొక్క ఊపిరిని సూచిస్తుంది. మత్తయి 10:28 లో కూడా ఇదే పదము వాడబడినది. “మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి” అని యేసు చెప్పాడు. ఆదాము జీవించు ప్రాణి ఆయెను. ఇది సహజమైన మనిషి స్వభావం (46వ వచనము). “క్రీస్తునందు” మనము తిరిగి జన్మింపక మునుపు క్రైస్తవులమైన మనము పూర్తిగా “ఆదామునందు” ఉంటిమి. శరీరమూలముగా పుట్టిన మనుష్యులందరూ, భూమి మీద జన్మ మరియు జీవము యొక్క పక్రియలో ఆదాముకు సంబంధించినవారే (47, 48 వచనములు). మనము ఆదాము యొక్క స్వరూపమును మోయుచున్నాము. అది ఏమిటంటే మన ఆత్మకు ఆదాము శరీరము వంటి శరీరము ఇవ్వబడినది (అపొ. కార్య. 17:26). మనుష్యులందరూ ఒకే విధంగా ప్రాథమికమైన స్వాభావిక కోరికలను కలిగియున్నారు.

ఆదాము దేవునికి అవిధేయుడై మంచి చెడులను గూర్చిన తెలివిని పొందుకొనెను. ఆదాము మొదలుకొని ఇప్పటి వరకు ప్రజలందరు ఇదే విధమైన లక్షణముతో జన్మించుచున్నారు. ఆదాము

అతని శరీరము నందు మంచి చెడులను గూర్చిన తెలివిని కలిగియుండవలసినవాడు కాడు. మన శరీరములో ఈ గొప్ప తెలివిని సరిగా స్వాధీనము చేసికొనలేము. ఆది. 3:22-24 చదువుము. మన భౌతిక జన్మను బట్టి మనము ఆదామునకు సంబంధించిన వారమనే విషయమును మనము తప్పక అర్థం చేసుకొనవలెను. మంచి చెడులను గూర్చిన తెలివిని బట్టి చాలా సమస్యలు ఉన్నాయి.

మంచి చెడుల తెలివిని బట్టియు మరియు వారి మనస్సాక్షి యొక్క పరిపక్వతను బట్టియు యౌవనస్థులైన వారికి కౌమార దశలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ సమస్యలు ఉండుటవలననే యేసుక్రీస్తు ఈ లోకములోనికి వచ్చెను. ఈ సమస్యలను బట్టియే ఈ లోకమందు ఒక క్రొత్త యుగము స్థాపించబడినది (యోహాను 15:19). ఈ క్రొత్త యుగము ఆదాము యుగమునకు ముగింపును తీసుకురాలేదు. ఎందుకంటే ఇది సాగిపోతూ ఉంది. ఏది ఏమైన, ఈలోకములో ఇక్కడే మనము క్రొత్త జన్మ ద్వారా క్రొత్త యుగములోనికి మనము ప్రవేశించగలము. క్రీస్తు క్రొత్త యుగమునకు శిరస్సైయున్నాడు. మన క్రొత్త జన్మలో ఆదాము యొక్క స్వభావమును మనము వదిలిపెట్టము. మనము భౌతికంగా చనిపోయినప్పుడు మాత్రమే దానిని వదిలిపెడతాము. క్రీస్తు ఆధ్యాత్మికమైన మానవునికి మూలముగా నిలుచున్నాడు. మరియు ఆదాము సాధారణమైన మానవునికి మూలముగా నిలుచుచున్నాడు.

ఎవరైనా సరే మంచి చెడులను గూర్చిన తెలివిని సాధకము చేసిన తరువాత లోక రాజ్యమును వదిలివేయకపోతే, వారు ఆత్మీయ జీవితమును ఆనందించలేరు (ఎఫెసీ. 2:1-3). ఈ ఆత్మీయ జీవితము దేవుని యొద్దనుండి వచ్చు జీవితము. ఇది నిత్యత్వపు లక్షణమును కలిగియుంటుంది. ఇది దేవునితో గల సహవాసము నందుండు జీవితమై యున్నది. ఈరకమైన జీవితమునిచ్చుటకే యేసు వచ్చెను. ఆదాముతో ఉన్న సంబంధమును బట్టి మానవులు దీనిని పోగొట్టుకొనియున్నారు. కడపటి ఆదాము జీవము నిచ్చు ఆత్మ ఆయెను (45 వచనం). ఈ లేఖన భాగము యొక్క సారాంశము కడపటి ఆదాము యేసుక్రీస్తు అని తెలియజేస్తుంది. ఆయన పరలోకము నుండి వచ్చిన వాడై దేవుని స్వరూపమును కలిగియుండెను. అదే విధమైన ఆయన స్వరూపమును మనం కూడా కలిగియుండాలని ఆయన వచ్చెను (45-49 వచనములు).

"ఆదామునందు - క్రీస్తు నందు" అను దృక్పథము బైబిలు గ్రంథములో గొప్ప అంశములలో ఒకటిగా ఉండి దీనిని ఒక వ్యక్తి అర్థంచేసుకొనదగినదిగా ఉన్నది. తద్వారా ఆమె లేక అతడు విశ్వాసముంచగలరు. సరియైన సమయమునకు (in time) ఇదిదేవుని శక్తిని కార్యరూపము దాల్చునదిగా చేయును. ఇది విశ్వాసము ద్వారా తప్పక అంగీకరించబడవలెను. ఇది విశ్వాస ద్వారమును తెరుచును (అపొ. కార్య. 14:27). భూమి మీద నున్న ఈ జీవితంలో ఇప్పటికిప్పుడు ఇక్కడ మనం యుగములను మార్చగలమను వాస్తవము ఈలోకములోనే అద్భుతముగా కనిపిస్తుంది. అవును, ఒక వృద్ధుడు సహితం తిరిగి జన్మించగలడు (యోహాను 3:4).

రోమా 5:12-21 నుండి "ఆదామునందు - క్రీస్తునందు" అను దృక్పథమును గూర్చి మనం తరువాత పాఠములో మరింతగా చెప్పుకుందాం. రోమా పత్రిక అభ్యాసమందు - ఆదాములో వ్యక్తిగతముగా ఏమి తప్పు జరిగిందో అనే దానిని గూర్చి, అలాగే అతనివలె పుట్టిన వారందరు అదే విధమైన సమస్యల వలన బాధపడుతున్న దానిని గూర్చి మనము పూర్తిగా గ్రహించగలము. ఈకారణమును బట్టియే ఆదాము భౌతికముగా జన్మించిన వారందరికి శిరస్సుగా తెలియ జేయబడెను.

యేసుక్రీస్తు కూడా ఇదే విధమైన ఆదాము భౌతిక జన్మలో పాలు పంచుకొని శరీరములో మంచి చెడులను గూర్చిన తెలివిని కలిగియుండెను; అయిననూ, ఆయన ఈ భూమి మీద పరిపూర్ణమైన జీవితమును జీవించెను. తిరిగి జన్మించిన మనందరి కొరకు ఆయన నూతన యుగమునకు శిరస్సుగా మారుటకు అదే కారణమాయెను.

"శరీరమూలముగా జన్మించినది శరీరమును, ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది."

"ఆదామునందు అందరు చనిపోదురు క్రీస్తునందు అందరు సజీవులవుదురు". హల్లెలూయా!

## చర్చకోసం ప్రశ్నలు

1. "ఆదాముతో " ఒక వ్యక్తి ఎలాగు ఏకమగును?
2 "క్రీస్తులోనికి" ఒక వ్యక్తి ఎలాగు వచ్చును?
3. రోమా పత్రికను చక్కగా అర్థంచేసుకొనుటకై మనకు ఏ దృక్పథము సహకరించును?
4. బైబిలులో "ఆదామునందు - క్రీస్తునందు" అను దృక్పథము స్థాపించబడిన సందర్భములను పేర్కొనుము.
5 జీవించు ప్రాణిగా యుండుట అంటే భావమేమిటి?
6. క్రీస్తు జీవింపచేయు ఆత్మగా ఎలా ఉండెను?
7. మనలను అనేక సమస్యలకు గురిచేయునట్లు "ఆదాము నందు" మనము ఏమి కలిగియున్నాము?
8. ఒక యుగము లేక ఒక రాజ్యము నుండి మరొక రాజ్యములోనికి మనము ఎలా మారగలము?
9 మానవ జీవితమును గురించి ఈ లోకములోనే అద్భుతముగా కనిపించేది ఏమిటి?
10 సంఘ దృక్పథము ఈ పాఠమును ఎలా ప్రభావితము చేయును?